జిజిహెచ్ పరిపాలనాధికారిగా విఠల్

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి పరిపాలనాధికారిగా ఆర్థోపెడిక్ హెచ్ఒడి డాక్టర్ విఠల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత పరిపాలనాధికారి డాక్టర్ ఎస్.లావణ్యకుమారి వ్యక్తిగత పనులపై నెల రోజులపాటు సెలవుపై వెళ్లారు. దీంతో డాక్టర్ విఠల్‌కు అదనపు బాధ్యతలు కేటాయించారు. బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ విఠల్‌ను పరిపాలనా విభాగం అధికారులు, సిబ్బంది, పలువురు వైద్య నిపుణులు, వివిధ విభాగాల హెచ్ఒడిలు, నర్సింగ్ సిబ్బంది తదితరులు అభినందించారు.

డాక్టర్ విఠల్‌ను అభినందిస్తున్న హెచ్ఒడిలు

వేడెక్కుతున్న కాకినాడ రాజకీయం

- ద్వారంపూడి వర్సెస్ కొండబాబు
- ఎన్నికల ముంగిట విమర్శ, ప్రతివిమర్శలు
- రోజు రోజుకీ పెరుగుతున్న మాటల యుద్ధం

కాకినాడలో ఎన్నికల రాజకీయం వేడెక్కుతుంది. అధికార, ప్రధాన ప్రతిపక్ష నేతలు నోటికి పని చెబుతున్నారు. విమర్శలు, ప్రతి విమర్శలతో ముందుకు సాగుతున్నారు. సవాళ్లు, ప్రతి సవాళ్ళకు దిగుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైసిపి, టిడిపి నేతల వ్యవహారం విస్మయకరంగా కనిపిస్తుంది. ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబుల మధ్య మాటల యుద్ధం ముదురుతోంది.

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

గత ఎన్నికల నుంచి ఈ ఇద్దరి నేతల మధ్య ఇదే తీరు కనిపిస్తుంది. 2009, 2014, 2019 ఎన్నికల్లో ముఖాముఖీ తలపడ్డ ఈ ఇద్దరు నేతలు నాలుగోసారి కయ్యానికి కాలు దువ్వుతున్నారు. 2009 లో ద్వారంపూడి పై చేయి సాధిస్తే, 2014లో కొండబాబు ప్రతీకారం తీర్చుకున్నారు. 2019లో మళ్లీ చంద్రశేఖర్ రెడ్డి విజయం సాధించారు. తాజాగా 2024 ఎన్నికల్లో మరోసారి తలపడ్డానికి ఈ ఇద్దరు నేతలు సిద్ధమవుతున్నారు. నువ్వు కబ్జా కోరు అంటే నువ్వు పెద్ద కబ్జాదారుడివంటూ ఇద్దరూ గడచిన 15 ఏళ్లుగా విమర్శలు చేసుకుంటూనే ఉన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే ఎవరు అధికారంలో ఉంటే వారు సాగిస్తున్న భూ దందాలు నగర వాసులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. పేకాట క్లబ్‌లు, గుట్కా మాఫియాలు, బియ్యం దందాలు నేతల కనుసన్నల్లోనే సాగుతుండడం కలవర పెడుతుంది. దానికి వైసిపి ఎంఎల్ఎ ద్వారంపూడే కారణమంటూ వనమాడి ఆరోపిస్తుండగా, వనమాడే కారణమంటూ ద్వారంపూడి ప్రత్యారోపణలు చేస్తున్నారు. వనమాడిపై ఆరోపణలు చేస్తున్న అధికారంలో ఉన్న చంద్రశేఖర్ రెడ్డి గానీ, ద్వారంపూడిపై విమర్శలు గుప్పిస్తున్న కొండబాబు తాను అధికారంలో ఉన్నప్పుడు గాని భూ కబ్జాలకు అడ్డుకట్టలు వేసిన దాఖలాలు లేవు. భూ ఆక్రమణల నిరోధానికి చర్యలు అసలే లేవు. స్థలాలు, ఇళ్ళు, కబ్జాలకు పాల్పడుతున్న ముఠాలు యథేచ్ఛగా చెలరేగుతున్నా ఈ నేతలిద్దరూ చూసిచూడనట్లే వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అలాంటి వారిలో కొందరు టిడిపి, వైసిపి నేతల ప్రధాన అనుచరులే ఉండటం జగమెరిగిన సత్యం. అయినప్పటికీ ప్రతి ఎన్నికల సందర్భంలోనూ ఇదే రీతిలో విమర్శలకు దిగుతుండడం ఈ నాయకుల ప్రత్యేకతగా కనిపిస్తుంది.

టిడిఆర్ బాండ్లపై ఆరోపణలు

కాకినాడలో టిడిఆర్ బాండ్ల పేరుతో రూ.251 కోట్ల మరో కుంభకోణం జరిగిందంటూ ఎంఎల్ఎ ద్వారంపూడిపై వనమాడి ఇటీవల తీవ్ర ఆరోపణలు చేశారు. కార్పొరేషన్ సొమ్మును వక్ర మార్గాల్లో దోచుకుంటున్నాడని సందర్భం వచ్చినప్పుడల్లా దుయ్యబడుతున్నారు. దుమ్ములపేట సమీపంలో సర్వే నెంబర్ 1986/3డి2, 1989/1ఎ, 4ఎ గల 4.67 ఎకరాల ప్రయివేటు స్థలానికి నగరపాలక సంస్థ నుంచి గజం రూ.28 వేలు చొప్పున 1:4 గా సుమారు రూ.251 కోట్ల విలువ చేసే టిడిఆర్ బాండ్లను మంజూరు చేయించి ఎంఎల్ఎ దోచుకున్నారనేది ప్రధాన ఆరోపణ. మరోవైపు పన్నుల రూపంలో కార్పొరేషన్‌కు ప్రజలు చెల్లిస్తున్న సొమ్మును రూ.500 కోట్లను ద్వారంపూడి దోచుకుని, వాటిని కప్పిపుచ్చుకోవడానికి పూజలు నిర్వహిస్తున్నాడంటూ కొండబాబు ధ్వజమెత్తుతున్నారు. సాంబమూర్తి నగర్‌లో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి టిటిడి నుంచి రూ.2 కోట్ల మంజూరు చేయగా తన సొంత నిధులు రూ.4 కోట్లతో ఆలయ నిర్మాణం చేపట్టానని చెప్పడాన్ని ఆయన తప్పుపడుతున్నారు. సిటీ నియోజవర్గంలో దొంగ ఓట్లు నమోదు చేయించారని ఆరోపిస్తూ కొండబాబు ఇటీవల జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్‌కు వినతిపత్రం అందజేయడంతో రాజకీయ వేడి మరింత పెరిగింది.

వనమాడికి లోకజ్ఞానం లేదు

ఓట్ల చేర్పులు, తొలగింపులపై అవగాహన లేకుండా కొండబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ద్వారంపూడి మీడియా సాక్షిగా చెబుతున్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్న ఆయనకు లోకజ్ఞానం లేదంటూ మండిపడుతున్నారు. టిటిడి రూ.1 కోటి మాత్రమే నిధులు మంజూరు చేసిందని, అదీ టిటిడి ఖాతాలోనే భద్రంగా ఉందని వెల్లడించారు. రాతికట్టడంతో నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణాన్ని రూ.4 కోట్లను తన కుటుంబ సభ్యుల ద్వారానే సమీకరించి నిర్మించానని స్పష్టం చేశారు. ఓటమి భయంతో తాను దొంగ ఓట్లు చేర్పిస్తున్నానంటూ వనమాడి చేస్తున్న విమర్శలపై ద్వారంపూడి మండిపడ్డారు. ప్రజాబలంతో గెలిచే సత్తా ఉందని, వక్రమార్గంలో ఓట్లు చేర్పించాల్సిన అవసరం తనకు లేదన్నారు. వాస్తవానికి ఓటర్ల చేర్పులు, తొలగింపు ప్రక్రియపై అవగాహన లేక కొండబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇలా వీరు కీలక సమస్యలపై స్పందిస్తూ కాకినాడ నగరాభివృద్ధికి పాటుపడాల్సింది పోయి వ్యక్తి గత విమర్శలకు దిగుతూ కాలయాపన చేసేందుకే ప్రయత్నిస్తున్నారన్న వాదనలు విన్పిస్తున్నాయి.

అర్జీదారుతో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికాశుక్లా

అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి - కాకినాడ

స్పందన కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు శాశ్వతమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందనకు జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనకు వస్తున్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. స్పందనకు వస్తున్న ప్రతీ వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ఒకే అంశంపై మళ్ళీ మళ్ళీ అర్జీలు నమోదు కాకుండా అర్జీలపై అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ డి.తిప్పేనాయక్, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్య నారాయణ, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, సిపిఒ పి.త్రీనాథ్, డిఎల్‌డిఒ పి.నారాయణమూర్తి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మత్స్యకారుడు మృతి

ప్రజాశక్తి - కరప

ఉప్పలంక గ్రామానికి చెందిన మత్స్యకారుడు వేటకు వెళ్లిన సమయంలో గుండెపోటు రావడంతో పరిస్థితి విషమించి మృతి చెందాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం గ్రామానికి చెందిన మత్స్యకారుడు పిసింగి వెంకటేశ్వర్లు(52) చేపల వేటకు వెళ్లాడు. వేట సమయంలో గుండె నొప్పి వస్తుందని తన తోటి వాళ్లకు చెప్పటంతో వారు వెంటనే వైద్యం కోసం వెనుతిరిగారు. అయితే ఒడ్డుకు తీసుకొచ్చిన అతడి పరిస్థితిని వైద్యులు పరీక్షించారు. అయితే అప్పటికే ఆ మత్స్యకారుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మతునికి ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి, భార్య ఉన్నారు. అతని భార్య క్యాన్సర్ వ్యాధితో బాదపడుతోంది. ఈ సమయంలో కుటుంబ యజమాని మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ నయోమి సతీష్ కోరారు.

వేటకు వెళ్లిన పడవలోనే మృతి చెందిన మత్స్యకారుడు

25 శాతం ఉచిత ప్రవేశాలు అమలు చేయాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

విద్య హక్కు చట్టం 2009 అనుసరించి ప్రతి ప్రయివేట్ పాఠశాలలోనూ 25 శాతం పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించేలా కృషి చేయాలని ఎంపిపి గొల్లపల్లి బుజ్జి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలంలోని ప్రయివేట్ పాఠశాలల యజమానులు, విద్యాశాఖ అధికారులతో వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రయివేట్ స్కూల్లో 25 శాతం పేద అర్హత కలిగిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధంగా ఉచిత ప్రవేశాలు అమలు చేయాలన్నారు. ఈ వర్క్‌షాప్‌లో మండల విద్యాశాఖ అధికారులు బి. అబ్బాయి, ్‌ స.వరలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు కొప్పుల బాబ్జి, లింగంపర్తి సొసైటీ మాజీ అధ్యక్షులు చిక్కాల లక్ష్మణరావు, మండలంలోని ప్రయివేట్ పాఠశాలల యాజమానులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి బుజ్జి

టెక్నికల్ పోటీలో ఆదిత్య విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థి ఎం.ప్రీతిశ్రీ జాతీయ స్థాయి టెక్నికల్ పోటీలో ప్రతిభను చాటుకుంది. నేషనల్ లెవెల్ స్టూడెంట్ టెక్నికల్, సాంస్కృతిక పోటీ 'కలరెడో' లో పోస్టర్ ప్రెసెంటేషన్ కాంటెస్ట్‌లో ద్వితీయ స్థానంలో నిలిచి రూ.2 వేల నగదు బహుమతిని అందుకుంది. ఈ సందర్భంగా ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ ఎస్.రమశ్రీ, విభాగాధిపతి డాక్టర్ ఎ.వానతి, ఇతర అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపక బృందం

అభివృద్ధిపై చర్చించేందుకు జగన్ సిద్ధమా..?

ప్రజాశక్తి - జగ్గంపేట

ఎవరి పాలనలో అభివృద్ధి అధికంగా జరిగిందో చర్చించేందుకు సిఎం జగన్ సిద్ధమా..? అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ ప్రశ్నించారు. స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన సోమవారం మాట్లాడారు. అభివద్ధి పాలన ఎవరిదో, విధ్వంసం ఎవరిదో జగన్ రెడ్డితో చర్చించేందుకు మా నాయకుడు చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని అందుకు ఆయన సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎవరి పాలన స్వర్ణయుగమో, ఎవరి పాలన రాతియుగమో తేల్చేద్దాం అందుకు సిద్ధమా అని నిలదీశారు. సిద్ధం అని సభలు పెట్టి అబద్ధపు మాటలను వల్లివేస్తున్నాడని దుయ్యబట్టారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్ అవుతుందని, 2024 ఎన్నికల అనంతరం మూట, ముళ్ళ సర్దుకుని రాష్ట్రం విడిచిపోవడం ఖాయమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం సిద్ధంగా ఉన్నారని తెలుసుకుంటే మంచిదని సలహా ఇచ్చారు. ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్ మడత పెట్టేశాడని, మిగిలిన వాళ్లను, జగన్ రెడ్డిని 50 రోజుల్లో ఇక జనం మడత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. సమాజానికి ఫోర్త్ పిల్లర్‌గా ఉన్న మీడియాపై తన రౌడీ మూకలు, గుండాలతో దాడి చేయించడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో టిడిపి క్రిస్టియన్ విభాగం జిల్లా అధ్యక్షులు కన్నబాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు అడపా భరత్‌బాబు, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్‌రావు, సుంకవిల్లి రాజు, జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షులు మండపాక అప్పన్నదొర, పిటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతుల నెహ్రూ

గొడౌన్‌కు కట్టుదిట్టమైన భద్రత

గొడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

ప్రజాశక్తి - కాకినాడ

ఇవిఎం, వివిప్యాట్‌లకు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఇవిఎం, వివిప్యాట్ గొడౌన్‌ను సోమవారం కలెక్టర్ రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఇవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఇవిఎం, వివిప్యాట్ గొడౌన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పర్యటనలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

దొరబాబును కలిసిన ఇఒ నీలకంఠం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయ కార్య నిర్వహణాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నీల కంఠం సోమవారం ఉదయం పెద్దాపురం నియోజకవర్గ వైసిపి పార్టీ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో దొరబాబును కలిసిన ఇఒ ఆయనను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన దొరబాబును దుస్సాలువతో సత్కరించి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

దొరబాబును శాలువాతో సత్కరిస్తున్న ఇఒ

టిడిపి వారియర్స్ సభ్యులుగా బాబి

ప్రజాశక్తి - తాళ్లరేవు

టిడిపి ఎపి వారియర్స్ సభ్యులుగా ధూళిపూడి వెంకట రమణ(బాబి) నియామకం జరిగింది. రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి, రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, ఆర్‌టిఎస్ (రియల్ టైం స్ట్రేటజీ) మెంబర్‌గా పనిచేస్తున్న వెంకటరమణ సోమవారం వైజాగ్‌లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

లోకేష్‌ను కలిసిన బాబి

వికాస ద్వారా ఉద్యోగాల కల్పన

ప్రజాశక్తి - కాకినాడ

కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న 8 మంది అభ్యర్థులకు వికాస ద్వార వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. సోమవారం స్పందన హాల్ లో కలెక్టర్ కృతిక శుక్లాని ఎంపికైన అభ్యర్థులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శుల హర్షం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రభుత్వం ఆయా సచివాలయాల పరిధిలో గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులుగా ఉద్యోగాలు కల్పించిన వారందరికీ పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ జిఒ విడుదల చేయడం పట్ల కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకినాడ కాకినాడ జిల్లా డిపిఓ భారతి సౌజన్యను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శుల నాయకులు మోహన్ మాట్లాడారు. ఇంత వరకు సచివాలయాల్లో ఉన్న తమకు పూర్తి స్థాయి పంచాయతీ పరిపాలన బాధ్యతలు అప్పగించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తామన్నారు.

హైస్కూల్లో ఆర్‌జెడి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - కరప

మండలంలోని గురజనాపల్లి పబ్బినీడి పాపారావు జడ్‌పి హైస్కూల్‌ను సోమవారం రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఉపాధ్యాయుల పనితీరు, హాజరు పట్టి, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై ఆమె ఆరా తీశారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. వివిధ క్రీడల్లోని, సాంస్కృతిక కార్యక్రమాల్లోని ప్రతిభను చాటుకున్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ ఐ.ప్రసాద్‌రావు, వివి.రమణమూర్తి పాల్గొన్నారు.

ప్రతిభను కనబర్చిన విద్యార్థునులతో ఆర్‌జెడి, ఉపాధ్యాయులు

బాలల పరి రక్షణే లక్ష్యం కావాలి

ప్రజాశక్తి - సామర్లకోట

బాలల పరి రక్షణకు అన్ని విభాగాల సిబ్బంది ఐక్యంగా కృషి చేయాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్.వెంకటరావు పిలుపునిచ్చారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారిత కార్యాలయం ఆధ్వర్యంలో డిఆర్‌డిఎ స్త్రీ శక్తి కార్యాలయంలో సిడిపిఒ ఉష అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థాగత సేవల గురించి, 10వ తరగతి తరువాత పెళ్లి వద్దు... చదువే ముద్దు అని, కిషోర బాలికల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. బాలలే దేశ సంపద, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై హింస, ఎటువంటి సమస్యలు లేని బాలల స్నేహపూర్వక సమాజ నిర్మాణానికి అంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం పిఒ జె.విజయ, ఎపిఎం ప్రశాంతి మాట్లాడారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరావు

డివిజన్ స్థాయి స్పందనకు 16 అర్జీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనకు 16 అర్జీలు అందాయని ఆర్‌డిఒ జె.సీతారామారావు తెలిపారు. స్పందనలో వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించవలసిన బాధ్యత సంబంధిత అధికారిపై ఉందన్నారు. అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి ఎ.దైవకుమార్, డిఎల్‌పిఒ బాలామణి, సిడిపిఒ జి.ఉష, మున్సిపల్ మేనేజర్ జ్యోతిరాణి, డిటి భానుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్ వీధి గేటును తెరవాలి

ప్రజాశక్తి - కాకినాడ

కుళాయి చెరువు ఆవరణలోని స్వామి వివేకానంద కాంస్య విగ్రహం జవహర్ వీధి గేటు వద్ద సీనియర్ సిటిజన్స్ సౌకర్యార్థం వివేకానంద పార్కు వేళలో ప్రవేశం కల్పించాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు కోరారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో ఆయన రాజకీయ పార్టీల నాయకులు, ప్రజల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందచేశారు. కరోనా లాక్ డౌన్‌లో మూసివేసిన జవహర్ వీధి గేటు తెరవక పోవడం సీనియర్ సిటిజన్స్ ఇబ్బందులకు గురౌతున్నారని వివరించారు. కావున వారిని దృష్టిలో పెట్టుకుని ఆ గేటు తెరవాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పార్కులో సీనియర్ సిటిజన్స్‌కు జవహర్ వీధి గేటు ద్వారా ప్రవేశం కల్పిస్తామని చెప్పారని రమణరాజు తెలిపారు.

కార్టూ'నిజం'

ఇవి 'అతిసార' బాధితుల వార్డులయ్యా... 'అతిగా సారా' పేషెంట్ల వార్డు అటు వైపు..!

ఎన్నికల ప్రచారానికి దొరబాబు శ్రీకారం

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేపట్టి పెద్దాపురం వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తొలుత ఆలయానికి వచ్చిన దొరబాబుకు కార్యనిర్వాహక అధికారి నీలకంఠం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన భీమేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ చందలాడ అనంత పద్మనాభం, డాక్టర్ సి.సన్యాసిరాజు, డాక్టర్ యార్లగడ్డ సత్యనారాయణ, డాక్టర్ పసల సత్యానందరావు, సెవెన్ హిల్స్ ఎండి పసల పద్మ రాఘవరావు, ఆర్యవైశ్య నాయకులు కటకం బాబు, కటకం సతీష్, రాంబాబు, గంగబాబు, చంద్రు గోపాలకృష్ణ, దుద్దుంపూడి సాయి, గోలి కోటేశ్వరరావు వంటి ప్రముఖుల కుటుంబాలను దొరబాబు కలిసి ఎన్నికల్లో తన విజయానికి మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ యంద్రు సాయి వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దవులూరి సుబ్బారావు, మునిసిపల్ ఛైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ, సామర్లకోట, పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ఊబా జాన్‌మోసెస్, నెక్కంటి సాయిప్రసాద్, కౌన్సిలర్‌లు ఆవాల లక్ష్మి నారాయణ, సేపేని సురేష్, నేతల హరిబాబు, కో అప్షన్ సభ్యులు మన్యం చంద్రరావు, నాయకులు మోరంపూడి రంగ పాల్గొన్నారు.


డాక్టర్ సన్నాసిరావు మద్దతు కోరుతున్న దొరబాబు

వాలంటీర్ల సేవలు అభినందనీయం



వాలంటీర్లకు ప్రశంసాపత్రాలను అందిస్తున్న తోట నరసింహం

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని జగ్గంపేట నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తోట నరసింహం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని వాలంటీర్ వ్యవస్థను సిఎం జగన్ తీసుకొచ్చారని అన్నారు. వాలంటీర్లు చేస్తున్న సేవలను ప్రోత్సహించేందుకు సేవా పురస్కారాలు, ప్రోత్సహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరువా చేయాలన్నారు. జె.కొత్తూరు, రాజపూడి, వెంగాయమ్మపురం, మల్లిశాల, రామవరం గ్రామాలకు చెందిన వాలంటీర్లకు సేవా రత్నా అవార్డులను ముగ్గిరికి, ఇతరులకు సేవా మిత్ర అవార్డులను అందించి, నగదు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చర్చి దగ్ధంపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

చర్చి దగ్ధం చేసిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని వద్దిపర్రు గ్రామం ఆర్ అండ్ బి రోడ్డు చెంతనే ఉన్న కాలువ పక్కన బైబిల్ మిషన్ చర్చిలోకి గుర్తుతెలియని దుండగులు ఆదివారం అర్ధరాత్రి ప్రవేశించి, విలువైన సామగ్రిని ధ్వంసం చేసి నిప్పు పెట్టారు. దీంతో చర్చి దగ్ధమయ్యింది. చర్చి పాస్టర్ మోజెస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి

ప్రజాశక్తి - సీతానగరం

పెదకొండేపూడి గ్రామంలో బాలిక సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పూరిగుడిసెలో వీరత్ ఉరి వేసుకుని ఉండటాన్ని గమనించి కుటుంబ సభ్యులు, స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాని పోలీసులు చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మీకాంత తన బిడ్డను అదే గ్రామానికి చెందిన హనుమంతరావు హర్షమ్మకు పెంపకానికి ఇచ్చింది. అప్పటి నుంచి బాలికను వారే పెంచుకుంటున్నారు. సోమవారం బాలిక ఈరేటి వసంత(5) ఎప్పటిలాగే గ్రామంలో పాఠశాలకు వెళ్లింది. మధ్యాహ్న భోజనం అనంతరం పాఠ్యపుస్తకాల నిమిత్తం ఇంటికి వెళ్లిందని పాఠశాల ఉపాధ్యాయులు చెబుతున్నారు. అనంతరం ఆమె వీరత్ ఉరివేసుకుని కనిపించింది. బాలిక మృతిపై స్థానికులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని కడియపుసావరం వినాయకుని గుడి సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కొప్పిశెట్టి శ్రీనివాసరావును అరెస్టు చేశామని సిఐ బి.తులసీధర్ తెలిపారు. రూ.910 విలువైన 7 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. సిఐ మాట్లాడుతూ ఎవరైనా కోడి పందేలు, పేకాట, సారాయి, మద్యం అక్రమ అమ్మకాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎస్ఐ బి.ఎన్ దుర్గాప్రసాద్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

హత్యాయత్నం కేసులో నలుగురికి జైలు

ప్రజాశక్తి - కాకినాడ

డ్రైనేజీకి సంబంధించిన వివాదంలో ఇద్దరిపై మారణాయుధాలతో దాడి చేసి హత్యాయత్నం చేసిన నలుగురికి కాకినాడ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి ఎంఎన్.పద్మజ జైలు శిక్ష జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన సర్పవరం స్టేషన్ హౌస్ ఆఫీసర్ వైఆర్కె.శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. 2020లో ఇంటి సరిహద్దు వద్ద డ్రైనేజీ విషయంలో ఏర్పడిన వివాదంలో కాకినాడ అర్బన్ గోదారిగుంట సీతారామ నగర్‌కు చెందిన తల్లిబోయిన వెంకన్న, అతని బావమరిది కటారి శ్రీనుపై గొల్లపల్లి దుర్గ, కొండ వెంకటేష్, గొల్లపల్లి రమణ, కొండా మణికంఠ గునపంతో దాడి చేశారు. ఈ మేరకు నమోదు అయిన కేసులో నేరం రుజువు కావడంతో ముద్దాయిలకు న్యాయమూర్తి 3 ఏళ్ల జైలు శిక్ష, రూ.3 వేలు జరిమానా విధించారు.

ఉప్పుటేరులో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మూలపేట ఉప్పుటేరులో స్నానానికి వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు.. విశాఖపట్నం గాజువాకకు చెందిన షేక్ మౌలా అలీ(22) ఆదివారం స్నేహితులతో కలిసి పొన్నాడలో ఉన్న బర్మర్ బేబీ ఉరుసు ఉత్సవాలకు హాజరయ్యారు. సోమవారం మూలపేటలో ఉన్న ఉప్పుటేరు వద్దకు స్నేహితులతో వెళ్లి దిగే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు మునిగిపోయి మృతి చెందాడు. స్నేహితుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సామి నాయుడు తెలిపారు.

ఆర్టిసి బస్సు బోల్తా

ప్రజాశక్తి - శంఖవరం

మండలంలోని కత్తిపూడి పాత చెక్‌పోస్ట్ వద్ద తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆర్టిసి బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సోమవారం విశాఖ నుంచి భద్రాచలం వెళుతున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆర్టిసి సూపర్ లగ్జరీ బస్సు మార్గమధ్యలో కత్తిపూడి పాత చెక్‌పోస్ట్ వద్ద అదుపు తప్పి బోల్తాపడింది. బస్సు డ్రైవర్ అకస్మాత్తుగా బిపి డౌన్ అవ్వడంతో బస్సును ఆపే ప్రయత్నంలో రోడ్డు పక్కకు ఒరిగి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు బోల్తా పడిన బస్సు నుంచి ప్రయాణికులను బయటకు లాగి రక్షించారు. డ్రైవర్‌ను 108లో ఆసుపత్రికి తరలించారు.

లయన్స్ సేవలు మరింతగా విస్తరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

పూర్వ గవర్నర్ దంపతులను సత్కరిస్తున్న ప్రతినిధులు

లయన్స్ సేవలను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని జిల్లా పూర్వ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ అన్నారు. లయన్స్ జిల్లా పూర్వపు గవర్నర్లను ఫిబ్రవరిలో సత్కరించుకునే కార్యక్రమం సోమవారం జరిగింది. కాకినాడ లయన్స్ క్లబ్ హాలులో క్లబ్ ప్రెసిడెంట్ డి.రామసుబ్రహ్మణ్యం అధ్యక్షతన 22 లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో బాదం బాలకృష్ణ దంపతులను, ముంజులూరి విశ్వేశ్వరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ 2005-06లో జిల్లా గవర్నర్‌గా చేసిన తనను నిరంతరం అభిమానిస్తూ ఇంత ఘనంగా సన్మానించడం తన అదృష్టమని అన్నారు. వారం క్రితమే లయన్స్ ఇంటర్నేషనల్ నుంచి రూ.40 లక్షలు వచ్చాయని, వీటిద్వారా 30 వేల మందికి డయాబెటిక్ పరీక్షలు, 100 అవగాహనా కార్యక్రమాలు ఉచితంగా నిర్వహించబోతున్నట్టు తెలిపారు. మరో సన్మాన గ్రహీత ముంజులూరి విశ్వేశ్వరావు మాట్లాడుతూ క్లబ్ సభ్యత్వాన్ని పెంచి సంస్థ మరింత పరిష్ట పరిచేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకారం అవసరం

ప్రజాశక్తి - జగ్గంపేట

గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ లక్ష్మణరావు

రానున్న ఎన్నికలలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరి అవసరం ఎంతో ఉందని సిఐ లక్ష్మణరావు అన్నారు. సోమవారం మండలంలోని కాట్రావులపల్లిలో ఎన్నికలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల సమయంలో కేసును నమోదు అయితే అవి ఎప్పటికీ కోట్టి వేయడం జరగద న్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని బైండోవర్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని తెలిపారు. గ్రామంలో పేకాట, గుండాట జూదం, నిషేధిత మద్యం తయారీ, అమ్మకాలు జరిపిన పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగు తాదని తెలపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టా సుగుణరావు, ఎఎస్ఐ సుబ్బారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మత్స్యకారులను అవమానించడం తగదు

ప్రజాశక్తి - కాకినాడ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

మత్స్యకారులను దోపిడీదారులుగా అభివర్ణించడం ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి తగదని టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, మత్స్యకార నాయకులు తుమ్మల రమేష్, చోడిపల్లి సతీష్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజ్యాంగబద్ద పదవిలో ఉన్న ప్రజా ప్రతినిధి ద్వారంపూడి మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబును వ్యక్తిగతంగా విమర్శంచడం సరికాదన్నారు. నగరంలో ఎంఎల్ఎ ద్వారం పూడి ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్నారని, వాటిని ఎత్తి చూపుతున్న తమ నాయకుడిపై వ్యక్తిగతంగా కించపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. టిటిడి ఇచ్చిన రూ.2 కోట్లు ఏమయ్యాయో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన ఎంఎల్ఎ ప్రశ్నించిన తమ నాయకుడిపై వ్యక్తిగత దూషణకు దిగడం దారుణమన్నారు. తక్షణమే వ్యక్తిగత దూషణలకు పాల్పడిన ఎంఎల్ఎ ద్వారంపూడి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కొళాయి నుంచి కలుషిత నీరు

పసర రంగులో సరఫరా అవుతున్న నీరు

ప్రజాశక్తి - సామర్లకోట

మునిసిపాలటీ పరిధిలోని బ్రౌన్ పేట, అంబేద్కర్ కాలనీ, గణేష్ కాలనీ, సీతారామ కాలనీ తదితర ప్రాంతాల్లో కుళాయిల ద్వారా సోమవారం ఉదయం పసర రంగుతో కూడిన బురద నీరు సరఫరా జరగడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో స్థానిక ప్రజలు మంచి నీరు కోసం ప్రయివేటు వాటర్ ప్లాంట్‌ను ఆశ్రయించారు. వెంటనే మంచినీటి పైప్లైన్ల లీకేజీలను వాటర్ ప్లాంట్‌లో సాంకేతిక లోపాలను సరిచేయాలని స్థానికులు డిమాండ్ చేశారు.

ఘనంగా కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామంలో బద్రావతి భావనా ఋషి ఆలయంలో కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహోత్సవాల్లో మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూను ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో పడమటి శెట్టి బలిజ కాలనీలో నూతన రామకోవేలను ఆయన ప్రారంభించారు. అలాగే సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహన్‌రావు, నాయకులు అడబాల భాస్కరరావు, వెలమాటి కాశి, సుంకవిల్లి రాజు, వేలమాటి కాశీ, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్లను కొనసాగిస్తాం...

ప్రజాశక్తి - జగ్గంపేట

రాబోయే టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వాల్లో అన్న క్యాంటీన్లను పునరుద్ధరించడం జరుగుతుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ తెలిపారు. స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో ఆయన పేదలకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో పేదలకు రూ.5కే అన్నం పెడితే ఈ సైకో జగన్ ప్రభుత్వం పేదల నోటికాడ అన్నం లాగేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కోర్పు సాయితేజ, జగ్గంపేట, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, నాయకులు కొత్త కొండబాబు, జాస్తి వసంత్, సుంకవిల్లి రాజు, కురుకూరి రమేష్, ఎండి కాజా, కోడూరి రమేష్, తుమ్మల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ

ప్రజాశక్తి - కరప

మండలంలోని నడకుదురు గ్రామానికి చెందిన ఎం.సాయి రఘు బంగారు పతకం సాధించినట్లు కరాటే మాస్టర్ ఉండ్రు లోవరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 18న హైదరబాద్‌లో నిర్వహించిన రుద్రమదేవి మెగా కప్ ఫోర్త్ నేషనల్ ఓపెన్ కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీల్లో ఈ ఘనతను సాధించినట్లు చెప్పారు. కాకినాడ ఐడల్ కాలేజీలోని డిగ్రీ చదువుతున్న విద్యార్థిని సాయి రఘు కి కరాటే గ్రాండ్ మాస్టర్ సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా స్వర్ణ పతకం అందించి అభినందనలు తెలిపారు. బంగారు పతకం సాధించిన విద్యార్థినిని కరాటే మాస్టర్ లోవరాజును గ్రామ పెద్దలు నాయకులు, అభినందించారు.

స.హ.చ కార్యదర్శిగా మధుసూదన్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సమాచార హక్కు చైతన్య న్యాయ పోరాట సమన్వయ కమిటీ జిల్లా కార్యదర్శిగా ఏలేశ్వరంకు చెందిన ఎ.మధుసూదన్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు కమిటీ జాతీయ అధ్యక్షుడు కంచర్ల సురేష్ నుంచి మధుసూదన్‌రావు నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ఒక్కరి చేతిలోని ఆయుధం వంటిదన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకునే హక్కు చట్టం ప్రతి ఒక్కరికి కల్పించిందని, చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించేందుకు విరివిగా ప్రసారం నిర్వహిస్తామన్నారు.

నేడు కాలబైరవ తీర్థం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని కోరంగి పంచాయతీ పరిధిలోని కాలభైరవ స్వామి దేవాలయం వద్ద కాలభైరవ తీర్థం మంగళవారం జరగనుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశారు. శ్రీ గణేష్ మహాలక్ష్మి చేపల వర్తక సంఘం ఆధ్వర్యంలో కాలభైరవ తీర్థానికి వచ్చే భక్తులకు భారీ అన్నదానం చేయనున్నట్లు వర్తక సంఘం సభ్యులు తెలిపారు.

బాలికల రక్షణ, విద్యాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

చిన్ననాటి నుంచి బాలికల సంరక్షణకు, వారి విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సాయపడేలా అవగాహన పెంచాలని ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ ఎన్.ఉమాదేవి అన్నారు. సోమవారం మండలంలోని జె.తిమ్మాపురం కమ్యూనిటీ భవనంలో నిర్వహించిన భేటీ బచావో - బేటి పడావో సదస్సుకు ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు వివక్షతకు తావు లేకుండా అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందినప్పుడే దేశం అన్ని రంగాల్లోనూ పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ సదస్సులో ఎంఎల్‌హెచ్ పి.జ్యోతిప్రవీణ, వెల్ఫేర్ అసిస్టెంట్ కే. పరంజ్యోతి, మహిళా పోలీసు జి.లీలా, అంగన్‌వాడీ వర్కర్లు సత్యవతి, యేసురత్నకుమారి, హెల్పర్లు, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజల సౌలభ్యం కోసం ఈ నెల 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నాలుగు రోజులపాటు నగరంలోని 9 ప్రాంతాల్లో ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్‌లోని డాక్యుమెంట్ అప్‌డేట్, మార్పులు, చేర్పులు చేసుకునేందుకు ఈ శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ఆధార్‌కు మొబైల్ నెంబర్, మెయిల్ ఐడీ అనుసంధానం, బయోమెట్రిక్ అప్‌డేట్(ఫొటో, ఐరిష్ , వేలిముద్ర), పేరు, పుట్టిన తేదీలు, చిరునామాల్లో మార్పులు, కొత్త ఆధార్ నమోదు, ఆధార్ డౌన్‌లోడ్ చేసుకోవడం వంటి సేవలను ఈ శిబిరాల్లో పొందవచ్చునన్నారు. ఆయా సేవలకు సంబంధించి నిర్ణీత సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

పెన్షన్ పుస్తకము మరియు పాన్ కార్డు పోయినవి

కొవ్వూరు కాపురస్తురాలు శ్రీమతి సాలి సంతోషం, W/o. గోపాలరావు తెలియజేసుకొనునది. నా భర్త సాలి గోపాలరావు ది. 01-01-2024వ తేదీన మరణించినారు. ఈ కారణంగా మా కుటుంబ సభ్యులతో కలసి నివసిస్తున్న ఇంటి నుండి వేరే ఇంటికి మారిన సందర్భంగా నా భర్త పెన్షన్ సంబంధించిన పిపిఓ నెం. 20-031272/ఎస్‌పి పెన్షన్ పుస్తకము మరియు పిడిఎన్-సిఎల్‌డిపిఎస్ 7672ఎ నెంబరుతో గల పాన్‌కార్డు పోయినవి. ఈ పెన్షన్ పుస్తకము, పాన్ కార్డు దొరికినవారు ఈక్రింది తెలియపరచిన చిరునామాకు సమాచారం అందించాల్సిందిగా కోరుతున్నాము.

అడ్రస్సు: శ్రీమతి సాలి సంతోషం
W/o. గోపాలరావు, డోర్ నెం. 12-7-4
కిలానివారి వీధి, 13వ వార్డు
కొవ్వూరు, సెల్: 9948994619

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎఎంటి ఫిజియోథెరపీ సెంటర్‌లో నందు సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ పి.శ్రీరామ్‌మూర్తి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మరాట్వాడా సామ్రాజ్యాన్ని స్థాపించి ఔరంగజేబు అరాచకాలకు వ్యతిరేఖంగా పోరాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ బాబు, ప్రాబోలు స్వామి, పులి ప్రసాద్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1ST ADDL. SENIOR CIVIL JUDGE : KAKINADA
I.P. No. 8/2024

Between:
Guthula Satyanarayana @ Sathibabu S/o. (Late) Apparao, Aged 58 Years, Occupation Nil, R/o. D.No. 69-6-68, Somalla Street, New Gaigolupadu, Kakinada Rural, KSCJ ...Petitioner
and
Vasamsetti Lakshmi, W/o. Sathibabu, Aged 53 Years, Housewife, R/o. D.No. 69-6-55/74, Gaigolupadu, Kakinada Rural, KSCJ ...Respondent

శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం యావన్మందికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పిటీషనర్, రెస్పాండెంట్ తాలూకు బాకీ ఇవ్వలేనని, కావున వానిని ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చెయ్యమని పిటీషన్ దాఖలు చేసియున్నారు. మీ హాజరు నిమిత్తం **ది.06-03-2024 తేదీ** నాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరయ్యి మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. సదరు విషయమై ఎవ్వరికి ఎటువంటి అభ్యంతరములు ఉన్నను తెలుపుకొనవచ్చును.

మురమళ్ళ సత్యనారాయణ, అడ్వకేట్
డో.నెం. 11-227, శ్రీ సాయి వెంకట దుర్గ నిలయం,
వెంకట రమణ నగర్, ఇంద్రపాలెం,
కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.
సెల్: 98660 06535

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, అమలాపురం వారి కోర్టులో
E.P. 46/2019, O.S. 235/2015

Between:
పడాల వెంకటరెడ్డి -పిటీషనర్లు
AND
కుందెం పార్వతి and Anothers -రెస్పాండెంట్లు

To:
2) కుందెం నాగ ఫణీంద్ర సుబ్బారావు, S/o. లేటు సత్యనారాయణ, చిన చంద్రాపురం, బందారులంక, అమలాపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. *-2వ రెస్పాండెంటు/ JDr*

దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్.ల స్వాధీనములో ఉన్న E.P. పిటిషను షెడ్యూలు ఆస్తి వేలం వేయించి వసూలు యిప్పించవలసినదిగా పిటిషనరు తమ కోర్టులో Execution Petition దాఖలు చేసినారు. 2వ రెస్పాండెంటుకు Order 21 R 66 CPC Notice నిమిత్తం 23-2-2024 సం॥ తేదీ వాయిదా అయివున్నది. ది. **23-2-2024 సం॥ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** 2వ రెస్పాండెంటు పై కోర్టులో స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

__షెడ్యూలు:__ తూర్పుగోదావరి జిల్లా, Now డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం, బందారులంక గ్రామపంచాయతీ, బందారులంక గ్రామం జిరాయితీ Dry మెరక R.S. No. 13/3, 0-02 1/2 Cents, out of full Ac. 3-63 cents and in R.S. No. 17/2, 0-01 1/2 cents మొత్తం 0-04 సెంట్లు, అందలి యిల్లు, ఇంటి నెంబరు 8-15 నకు హద్దులు.

తూర్పు: రోడ్డు. **దక్షిణం:** పడవల సుబ్రమణ్యం యిల్లు. **పడమర:** కందిబోటి ప్రజల భూమి. **ఉత్తరం:** లక్కింశెట్టి వెంకటేశ్వరరావు స్థలం షెడ్డు. యీ హద్దుల మధ్య స్థలం, అందలి నానా ఫలవృక్షములు, ఎలక్ట్రికల్ ఫిటింగు, ద్వార బంధములు, ద్వారమార్గములు సర్వం సహా.

కె.ఎస్.సర్వేశ్వరరావు
అమలాపురం పిటిషనరు తరపు న్యాయవాది
19-2-2024 అమలాపురం

తృతీయ స్థానంలో కాకినాడ ఖోఖో జట్టు

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడ రాష్ట్ర స్థాయి పోటీల్లో కాకినాడ బాలికల ఖోఖో జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. నగరంలోని జయప్రకాష్ నగర్ సచివాలయం-3కి చెందిన ఖోఖో బాలికల జట్టు సోమవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచిన జట్టు సభ్యులను కోచ్‌ను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమం జిల్లా ఉద్యాన శాఖ అధికారి జివివివి.ప్రసాద్ రావు, పి.అప్పలనాయుడు, వి.సతీశ్ కుమార్, ఖోఖో శిక్షకుడు ఎం.వాసు ఇతర అధికారులు పాల్గొన్నారు.

నాయకర్ చరిత్రపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

మల్లాడి సత్యలింగం నాయకర్ 109వ వర్ధంతి సందర్భంగా కాకినాడ అర్బన్, రూరల్ పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. సోమవారం ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో మల్లాడి సత్యలింగం నాయకర్ జీవిత చరిత్ర, దాతృత్వం అనే అంశంపై ఈ పోటీలను నిర్వహించారు. విజేతలకు ఫిబ్రవరి 21న మల్లాడి సత్యలింగం నాయకర్ 109 వర్ధంతి సంస్మరణ సభలో బహుమతులను అందచేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిటీస్ వంశపారంపర్య ధర్మకర్త, చైర్మన్ మల్లాడి కార్తీక్ నాయకర్, చారిటీస్ విద్య సంస్థల కార్యనిర్వహణాధికారి ఆర్‌వి.చందన, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.అమేరేశ్వరరావు, ఎయిడెడ్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎంఎస్.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

రెండు పేర్లు నాకు సంబంధించినవే

నిడదవోలు మండలం, డి.ముప్పవరం, డి.నెం.3-87-1రు కాపురస్తుడు ముప్పిడి కుటుంబరావు అను నాపేరు అన్నికార్డులలోను అనగా నా యొక్క ఆధార్ కార్డు నెం.8963 9804 8564లోను మరియు నా యొక్క గుర్తింపు కార్డు ఇతరేతర అన్ని కార్డులలోను నా పేరు ముప్పిడి కుటుంబరావు అని నమోదు కాబడియున్నది. కాని నా యొక్క పాస్‌పోర్టు నెం.జి6030948లో ముప్పిడి కోటుంబరావు అని నమోదు కాబడియున్నది. కావున ఈ రెండు పేర్లు అనగా **ముప్పిడి కుటుంబరావు (అలియాస్) ముప్పిడి కోటుంబరావు**పేర్లు నాకు సంబంధించినవే అని తెలియజేయు చున్నాను.

ఫోన్: 8712196455

No.1062/PW/EE/DB/YNM/2023-24
GOVERNMENT OF PUDUCHERRY
PUBLIC WORKS DEPARTMENT
YANAM - 533 464

PRESS NOTICE FOR e-Tender

Date: 19-02-2024

On behalf of the President of India, tenders are invited through e-Tendering by the Executive Engineer, Yanam Division, Public Work Department, Yanam for the following works from eligible firms/ Contractors registered with P.W.D., Puducherry. **The contractor/firms after purchasing the Digital Signature Certificate** can only be able to download the Press Notice, Notice Inviting Tender and other related documents and upload the bid document online by verifying the Tender Number assigned for each work from **https://pudutenders.gov.in**

Tender No.	Name of work	Approximate Estimated Cost (₹)	Earnest Money Deposit (₹)	Eligibility of Contractors	Cost of Tender Schedule	Time Allowed
170/EEY/ 2023-24	Maintenance of Augmentation of Water Supply Scheme at Yanam region from the Reservoir of Sir Arthur Cotton Barrage at Dowlaiswaram, Andhra Pradesh from 01-04-2024 to 31-03-2025 **(2nd Call)**	₹16,70,728/- (inclusive of GST)	₹ 33,415/-	The Contractors/ Firms shall Possess PF Registration ESI Registration and experience in Similar maintenance works	₹ 500/- + GST @ 5%	12 (Twelve Months)
171/EEY/ 2023-24	Supplying of 200 KVA Diesel Generator to the Govt. General Hospital, Yanam and Providing Cables, Wiring and allied works to the newly erecting 200 KVA Diesel Generator to the Govt. General Hospital, Yanam **(6th Call)**	₹16,38,550/- (inclusive of GST)	₹ 32,771/-	Class-IV & above/ Authorized Dealers/ Agencies/ and Grade-A&B License issued by Electricity Department, Puducherry	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
172/EEY/ 2023-24	Construction of CC drain from New GLR to Sri Ganapathi temple junction road in Kanakalapeta Village, Yanam **(2nd Call)**	₹21,56,900/- (inclusive of GST)	₹43,138/-	Class IV and above	₹ 500/- + GST @ 5%	04 (Four Months)
173/EEY/ 2023-24	Widening and Improvements to the road leading to Adi-Andhrapeta from Main road in Kanakalapeta Village, Yanam **(2nd Call)**	₹20,81,383/- (inclusive of GST)	₹41,628/-	Class IV and above	₹ 500/- + GST @ 5%	04 (Four Months)
174/EEY/ 2023-24	Facelift and other Improvement works to the VVIP Suite, Yanam	₹10,99,442/- (inclusive of GST)	₹21,989/-	Class IV and above	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
175/EEY/ 2023-24	Laying BT road for the main road at Alluri Seetharamaraju Nagar, Ganapathi Nagar, Mettacuru, Yanam **(2nd Call)**	₹ 7,77,094/- (inclusive of GST)	₹15,542/-	Class V and above	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
176/EEY/ 2023-24	Urgent Repairs to Ladies toilet and sump at Seagulls Restaurant in Yanam	₹ 9,15,630/- (inclusive of GST)	₹18,313/-	Class V and above	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
177/EEY/ 2023-24	Urgent Repairs to the Old block of Dr. K.R.Narayanan Govt. High School, Dariyalathippa, Yanam **(2nd Call)**	₹ 5,66,503/- (inclusive of GST)	₹ 11,330/-	Class V and above	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
178/EEY/ 2023-24	Supplying and spreading of stone aggregate inside the transformer yards at 132/33 & 11 KV Sub-Station, Yanam	₹ 5,19,093/- (inclusive of GST)	₹10,382/-	Class V and above	₹500/- + GST @ 5%	02 (Two Months)
179/EEY/ 2023-24	Augmentation of drinking water supply to the Dhanalakshmi Nagar at Kanakalapeta, Yanam	₹ 4,74,327/- (inclusive of GST)	₹ 9,487/-	Class V and above	₹500/- + GST @ 5%	02 (Two Months)
180/EEY/ 2023-24	Supplying and fixing LED Street light fittings to the existing poles from YSR Statue to NH-216 and LED flood lights, Yanam **(4th Call)**	₹ 3,92,114/- (inclusive of GST)	₹ 7,842/-	Grade-A&B License issued by Electricity Department, Puducherry.	₹500/- + GST @ 5%	02 (Two Months)
181/EEY/ 2023-24	Providing Cross bund across the drainage channel at Aratikayalanka pump house during the year 2023-24 in Yanam.	₹3,80,748/- (inclusive of GST)	₹ 7,615/-	Class V and above	₹ 500/- + GST @ 5%	07 (Seven Months)
182/EEY/ 2023-24	Providing RCC Cover slabs over the main drain from New GLR to Kona street and Old School road junction in Kanakalapeta in Yanam **(3rd Call)**	₹3,76,914/- (inclusive of GST)	₹ 7,538/-	Class V and above	₹500/- + GST @ 5%	03 (Three Months)
183/EEY/ 2023-24	Providing 75mm dia PVC drinking water supply line in the street opposite to Bharat Matha statue from beach road in Yanam.	₹2,16,442/- (inclusive of GST)	₹4,329/-	Class V and above	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
184/EEY/ 2023-24	Providing 20 HP submersible motor Pumpset at Sump No.1 Francethippa water works in Yanam **(2nd Call)**	₹1,69,183/- (inclusive of GST)	₹3,384/-	Class V and above	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
185/EEY/ 2023-24	Providing 20 HP submersible motor Pumpset at 1.00 Lakh Litres Sump Kanakalapeta water works in Yanam **(2nd Call)**	₹1,59,803/- (inclusive of GST)	₹3,196/-	Class V and above	₹ 500/- + GST @ 5%	02 (Two Months)

i) Availability of NIT from website **10.00 A.M on 20-02-2024 to 4.00 P.M on 26-02-2024**
Closing time for submission of e-tender : **26-02-2024 / 4.00 P.M**
ii) Date and Time of opening of tender : **27-02-2024 / 10.00 A.M.**

The Executive Engineer, Yanam Division, PWD, Yanam reserves the right to change the opening time and date of the tender for administrative reason by notifying the same in the website.

Tender schedule can be downloaded and submitted online through the website only by those contractors/ firms who are having Digital signature Certificate and **the tender schedules cannot be purchased from the Office of the Executive Engineer, Public Works Department, Yanam by remitting the cash in the Office of the Executive Engineer and no pre request for issue of tender schedules will be entertained in the Office of the Executive Engineer.**

The contractors who had downloaded the Tender Schedule from the website shall submit the Tender Schedule through online before the scheduled time of submission. **(No-tender schedule to be sealed and brought to the Office of the Executive Engineer for placing in the Tender box). The contractor shall submit EMD and cost of tender schedule on or before 26-02-2024 at 4.00 P.M through online by Internet banking / NEFT / RTGS modes only for which Necessary challan will be available in the website.**

Submission of EMD and Cost of Tender Document should be credited as detailed below:

The Contractor shall remit EMD and Cost of tender schedule on or before the closing date and time for submission of tender through online by Internet Banking of NEFT / RTGS modes. In Internet banking, bidders shall make payments using his / her internet banking enable account with any of the banks listed in the Annexure enclosed. The Payments gateway will display a list of banks wherein the bidder has to choose his / her bank. Upon selection, the bidder will be taken to the login page of his / her bank. The bidder has to login and proceed for paying the tender fees/ EMD. If the transaction is successful, system will be redirected to the e-Tendering portal for submission of bid.

To facilitate bidders who do not have internet banking facility, payment can be made offline through NEFT / RTGS mode. In this opinion, the contractor has to take printout of the NEFT / RTGS payment challan Auto-generated by the system and visit his / her bank to remit the requisite amount. Once payment is received in the pooling account the bidders will be able to proceed for bid submission by feeding the Unique Transaction Reference (UTR) number in the e-procurement portal.

It is advised that the bidders are advised to make payment one day in advance for validation purpose. ICICI Banks shall handle the queries of the bidders regarding online payment.

On the scheduled time and date of opening, the Executive Engineer authorizes the opening of tenders on the notified time. Contractor can access the particulars, after opening of e-tender in the web site. The Department will not liable for any delay in submission of e-tender.

A copy of the enlistment of contractor license issued by the competent authority (i.e.) copy of Registration should be scanned and uploaded.

A copy of GST registration should also be uploaded.

If the opening day of tender happens to be a Public Holiday the same will be opened on next working day.

The Executive Engineer, Yanam Division, Public Works Department, Yanam reserves the right to reject any or all the tenders without assigning any reason thereof.

The work is covered under Puducherry Goods and Services ACT 2017 and hence the contractors, Authorized Firms/ Dealers are requested to quote the rates including the effect of GST, Additional/ Separate claim for GST will not be entertained on any account after the award of work. The payment is also liable for TDS as instructed by the Commercial Tax Department based on GST.

The contact details of the Local help desk e-procurement cell, 3rd floor, A Block, Chief Secretariat, Puducherry, in Phone Nos. 0413-2220225 / 0413-2220262.

Sd/- **EXECUTIVE ENGINEER**
YANAM DIVISION, P.W.D., YANAM